శ్రీరస్తు.

శ్రీమతేరామానుజాయనమః

శ్రీ సీతారామతారావళి.

26/1914

శ్రీరామాకృతిఁ దాల్చి సంతసమునన్ సీతామహాదేవితోఁ దా
రంజిల్లుచుఁ గాకినాడపురిలో ధన్యాళితో నొప్పు సూర్యారాయాఖ్యుని
పేటలోన ఘనులై రాజిల్లి యున్నట్టి సీతారాముల్ గరుణా[illegible]
దచే ధ్యానింతు నశ్రాంతముల్॥

సీసపద్యములు.

శ్రీరామసీదివ్య చారిత్రములనెంచి ఘనగుణస్ఫూర్తిని గడుఁదలంచి । యతిరాజ పదములకతిముదంబున మ్రొక్కి తన్నిబంధనలనేఁ దలనుబూని । యఖిలదాసజనాళి కంజలియొనరించి వారి నిశ్చల భక్తి వరుసఁబొగడి । కవిజనప్రవరుల ఖ్యాతిని గొనియాడి సద్గ్రంథరచనలఁ దగనుతించి । కానుకగ నీకు నొక్కనక్షత్రమాల । నిడఁగఁ గోరిక కలిగియే నిరుపజేదు । సీసములఁ జేసి యొసఁగెదఁ జిత్తగింపు ॥ పితృభవకామ సీతాసమేత రామ॥ 1

వసుధనమరవాది వంశజాతుండను వేంకటాచార్యాఖ్య వెలయువాఁడ విషయానురక్తినే విడువ నేరనివాఁడ నార్యతిరస్కారమునఁ గబెగడ । ధన కాంక్షదుష్కర్మ తతిఁజేయువాఁడను మఱియు నహంభావ మగ్నజనుఁడ । నీజ్ఞాన లేశమ్ము నేనెఱుంగనివాఁడఁ బరనింద గలిగెడు భయముఁజూడ । నైనఁ గృపను బాతుఁడ నగుటఁజేసి । నిన్ను వర్ణింపఁ గడఁగితి నిష్కళంక । దయను గోరిక సమకూర్చి ధన్యుఁజేయు॥ పి[illegible] 2

వైకుంఠపట్టణవాసంబుఁ గావించు దేవుఁడవిచటికే తెంచియుఁ
టి ఆనవరత్న సింహాసనంబునువీడి ఝూయాసనంబునం దిమిడియుంటి ।
అచటిగా నంబుల హాయి విసర్జించి మాగానరుచులకు మరగియుంటి ॥
అచటిదాసవ్యజ నాళిగొప్పగనుండ సూక్ష్మవ్యజనములఁ జొక్కుచుంటి
। నహహా! భక్తులయెడఁ గృపనభినుతింపఁ । దరమె? శేషునకైనను
దలఁపవశమె । యెంతవాఁడవు! వహియించి తెంతకరుణ ! ॥సీత॥ 3

అందుఁ జూచినసీవ యిందుఁజూచినసీవ యందునిందునుగల వెం
దులేవు? తెలసినవారికిఁ దెల్లంబుగానుండు పెఱవారికిని నీవవేద్యతముఁ
డ । వగుచుబ్రహ్మాండఁబు లందెల్లనిండి సర్వంబును విష్ణుమయంబ య
నెడు । శ్రుతివాక్యమును నీవుహితవుతోఁ గాపాడి ప్రబలుచుంటివిదేవ
ప్రబలమూర్తి । నట్టివాఁడ వునీదగుగుట్టుతెలియఁ । జేయుటకుఁ గాదె
యొక పేరఁ జెలఁగియిచట । నిలచితియ్యాలయంబున నిర్మలాత్మ
! ॥సీత॥ 4

జ్ఞానులునీదు సుజ్ఞానంబుచే వెల్గు చునునీస్వరూపమ్ముఁ జూడన
త్తు । రట్టివారలతోడనత్యంతసంగతిఁ బరగువారలధికభక్తినత్తు ।ర
తినికానను మెచ్చు హితజనులందఱు నీసొంపుఁ గాంచంగనాసవత్తు ।
రందఱివ్విధమున డెందంబులందునా నందంబుతో నేగ మందయాన ।
లందఱును జేరి యిప్పటయందు వెలసె । రాముఁడఁ ఉ! వానిసేవకు
రండుపోద । మంచు వేవేగ నీచెంత కరుగు దెంతు ॥సీత॥ 5

కరిమొఱలాలించి ఘనకోపమెసఁగ మకరి శిరఁబును ద్రుంచి
కాచినావు । సూనిని ద్రౌపది మానంబుఁగాపాడి పెసమించవల్వాల నొ
సఁగినావు । అలకుచేలుఁడు కొన్ని యడుకులర్పింపంగ మించినసిరుల ర
క్షించినావు । గంధమాల్యంబులు కానుకగానివ్వనా కుబ్జసురూపగాఁ
గూర్చినావు । ఇపుడుమాచెంతకే తెంచియెంతకరుణ । వారువీరను ని
యమంబుఁ జేరనీక । సుప్రసాదము నిడుచుంటిసులభుఁడవయి ॥సీత॥ 6

శంఖచక్రగదాసి చాపాయుధంబులఁ జేతులఁ బూనుచు[illegible]
వుమీఱ । దను,గొల్చు భక్తులఁ దగిలిబాధలఁ బె[illegible]ను

ద్రుంచివైచి | నిజదాస గణముల నేర్పుతోఁ బాలించి శరణాగత
త్రాణ బిరుదుగొనిన | సన్నిట ధ్వజస్తంభంబు నిలిపించి జయఘంటి
కాధ్వని దదలనంట | మిమ్ముఁదరియింపఁగాఁ జేయమించియిచట| నుం
టినోసఁగుదు వరములనోసర వేదు | డంచుమముబిల్చుచున్న శ్రీహరి
వకావె ?॥ సీత ॥ 7

దేవాలయంబులఁ దిరిగి సేవింపంగ రామదేవునివమై రంగుమీ
ఱ | భజనలఁగాంచంగఁ బరగసీతారామ భజనలేయగుచును బ్రభను
జెలఁగెఁ | బౌరాణికులచెంత భక్తితోఁ గూర్చుండ రామపురాణంబెర
మణకెక్కెఁ | జిలుకల పలుకులుచెలువుగానాలింపఁ" రామరామా"
యనురసములొలికె | నిటులవ్యాప్తత నొందుచునిందు నొప్పు. | సచ్చి
దానంద శ్రీరామ! సదయనీదు | మయము గాఁదోఁచునిప్పటిమహిమ
యేమొ ॥ సీత ॥ 8

నలరాజ శేఖరుండిలలోని జనులను న్యాయవర్తనులఁ గానడిపి
మెఱసెఁ | గార్తవీర్యార్జునుండార్తిఁ జెందినవారి యాపదమాన్పుచు న
వనినేలె | భీష్మపాండు భరత పృథ్వీశులందఱు భూమిఁబాలించిరి పూ
ర్ణమహిమ | నిక్ష్వాకులోనగు నినవంశ సంజాతు లిలఁ బ్రసిద్ధిని గాంచి
రెలమి మిగుల | నందఱనిమించినిన్నునీయవనియందు | నృపులలోనెల్ల
రానఁడే నృపుఁడనంగ | ఘనతఁగాంచి ననీదువర్తనమువోన ?॥సీత॥9

ద్రావిడవేదంబుఁ దగనభ్యసింతురు వర్ణనీయులగుచు వైష్ణవులు
ను | విద్యార్థులనుగూడి వేవేలవిధముల వేదమువల్లింతురి విప్రవరులు|
కోటలుపౌజులు గొప్పతారాజ్యముల్ రాణనొప్పఁగనుందురి రాజవరు
లు | తరుగనికలిమిచేదానపు బలిమిచే వరకీర్తిఁ గాంతురు వైశ్యజను
లు | భక్తిచేశూద్రకులములుప రగునిట్టి | జాతిపడికట్లఁ బేటప్రఖ్యా
తిఁజెందె| నీవుకల్గంగ నేకాదె నిహతకలుష ! ॥సీత ॥ 10

ద్వాపరయుగమందు ధార్తరాష్ట్రింపనై యుదయించి యుండం
గ నోర్వకీవు | భీమగదాఘాతపీడితునిఁగఁ జేసి చంపించితివొకింత శంక
లేక | కానిమ్మనుచు నేను బూనిపరేక్షన్మ హారాజు రాజ్యమందావరం

దుఁ । దొమ్మిది చోటులే నెమ్మిగుండఁగ నివ్వఁ గాఁ జేసితివి నీవు ఘనతేమ గ్రిం
చి । యపుడు సాగింపఁ గలిగితి విపుడు చూడు । ఖలులఁ జేయుదు వీ దా
సఘనులవనుచు । వెలసెఁ బుడమిని "కలిఁ విజృంభించి మిగుల ॥ సీత ॥ 11

అతఁడు వీనిని దిట్టు నితఁడు వానిని గొట్టుఁ గొట్టమేలని యొకంప
ట్టి తెల్పు నతఁడు గురుల దూఱు నితఁడు దుష్టులఁ జేరు చేరమేలని యొకం
డూరకుండు । నతఁడు కల్లలనాడు నితఁడు కర్మల వీడు వీడమేలని యొ
కండాడుచుండు । నతఁడు వేశ్యను మెచ్చు నితఁడు పత్నిని విచ్చు విచ్చమే
లని యొకండిచ్చనుడువు । నిటులఁ భూజనులందఱు కుటిలులగుచు । నీతిఁ
బాయుచుఁ దిరుగఁగఁ బ్రీతులైరి । కలిమహాత్వంబదెట్టిదో! కానిమెఱుఁ
గ ॥ సీత ॥ 12

కలిమాయ చేఁ గప్పఁ గాఢాంధకారులై దారిఁ గానఁగ లేక తప్పి
త్రోవఁ । బోవ నాపదలనఁ బొల్పొందు నొకయరణ్యంబునందుఁ దగిలిన
లుగడలను । బరికించి చూచియు బాటగానఁగ లేక వెఱ్ఱివారలగుచు వె
క్కిఱి యేడ్వ । దారిని జూపించి ధన్యులఁ జేసెడి వారేరు లేరైరి వారికచట
। నట్టివారల యజ్ఞానమనెడు తిమిర । మును నశింపఁగఁ జేయ నామోద
మొంది । జ్ఞానసూర్య నొసంగితి జ్ఞానమూర్తి ! ॥ సీత ॥ 13

పామరజనులార! పరికించి చూడుఁడీ పాపపుణ్యములనఁ బరగు
రెండు । శత్రుమిత్రతులు జనును మీవెను వెంటఁ దగిలి వారలఁ గాం
చి దారిఁ గనుఁడు ।। మంచి సెడ్డలఁ గనుపించఁ జేయఁగ డంగి బుద్ధియనియె
దును బోధకుండు॥ కలఁడు వానిని మదిఁ గని పెట్టి మతిపరివర్తించు నది
యొనుండి దీనమతులు । దురితజాలంబు నంతయు దోలి చివైచి । ఘనతరం
బైన సౌఖ్యంబుఁ గాంచి మించి । యుండుఁడంచును దెల్పుచునుంటి వరదు
! ॥ సీత ॥ 14

ఆదిజలప్రళయాభీలమైయుండ వటపత్రశాయివై వనధిఁ దేలు ।
చుండి నీయుందుఁ జూడ బ్రహ్మాండంబు లన్నియు లీనమై యున్న సృష్టి ।
కయ్యాది యాధారమేమి సేయుదునని నాభిపద్మమునుండి నలువ[illegible]
। వెసలఁ జేయ నతఁడు వడిఁ బంచభూతాత్మకముబు బ్రహ్మాండ[illegible]

జేసె । నిలకృతత్రేత ద్వాపరకలియుగంబు । లిటులఁగలిగిలినమ్ములగు టలుతలఁప । నీదుమహిమఁబు చేఁగాదె వేదవేద్య ! ॥ సీత ॥　　15

దాసబృందముఁనిన్నుఁ దగభక్తి వినుతింప వినుతింపనాకును వేడ్క కలిగె । సంగీతపాఠకుల్ సరసతనిన్వాడ నిన్వాడనాకును నెమ్మిహెచ్చె । నీభక్తజన ములునిన్నెంచినర్తింప నర్తింపనాకుమనంబు వొడమె । నీ ధ్యానపరులెల్ల నిన్భక్తి సేయంగ భక్తి సేయుగనాకువాంఛకలిగె । దినది నంబునసిటులనీదివ్యనామ । భజనసమకూరెనాకంచుఁబ్రబలకౌతు కంబునొందుచునుంటిని గరుణహృదయ ! ॥ సీత ॥　　16

దేవరనీవగుదివ్యభోగంబులఁ; జెల్లంబుసేసెదఁ జేటపడఁగ । వేకు వజామునవేడ్కతోస్వాములు మేలుకొల్పులనిన్ను మేలుకొలిపి । దంత ధావనమ హోత్సవమును బాలభోగము రాజభోగమ్ము నమరఁజేసి । ధూపసేవ మఱియు దీపసేనయుఁజేర్చి పవళింపుసేవయు భక్తిమీఱఁ । దీర్ఘశతగోపములతోడఁ దేజరిల్ల । వివిధవినియోగములచేత విస్తరిల్లఁ । జేసిభోగివంచును నెంచఁజేతు రెపుడు ॥ సీత ॥　　17

తెల్లవారుతఱినిస్థిరతభూపాళరాగమ్ము చెలఁగును గర్ణమ్ములలర । నుదయ కాలంబున నుదకంబుఁదెచ్చెదు స్వాములొప్పచునుఁదుచితజ్ఞు లలర । సర్వవేళలయందు సత్కృపామహిమచేఁ జెల్లుఁబ్రసాదంబు జి హ్వలలర । రాత్రికాలమున సౌరభసత్సుదార్థసం చయములుదనరునా సంబులలర । దేహమల రునుగోవెల జెనకుఁజనఁగ । నిట్టియాకర్షణోద్ధ తిఁగట్టలేక । మాదుపంచేంద్రియములు నిన్నాదుకొనియె ! ॥ సీత ॥　　81

పవళింపఁబాన్పుగాఁబర గెడుశేషాహి నీయాసనంబైయొనిలచి యుండ । శ్రీధరానీళలుసీతాస్వరూపంబుఁ జేకొనుచును నీదుచెంతఁగు ల్క । దేవబృందంబులు తెలియభక్తగణంబు లై యుపచారంబులర యుమండ । కిన్నరనారదుల్ చెన్నుమీఱఁగఁబాడు గీతరీతులగానవీథి తిరమునఁగ । సంయమీంద్రులె యగ్రసంజాతులగుచుఁ । గలిగియొంత యునన్నిధిఘనతనుండఁ । బేటవైకుంఠ మనియెడిపేర నొప్పె । । [illegible]　　19

తూర్యఘోషంబులతోఁ గూడుచునుభక్త భజనలుమిక్కిలిప్ర
బలియొప్ప । దారినేగెడుజనుల్ దరికేగిహస్తముల్ ముకుళించివేగనీ
ముందునిల్వ । రాకేందుముఖులునీరాకనిరీక్షించి హారతుల్ప్రీతితోఁ
గోరియివ్వ । జయజయధ్వనులతో సంతసమొదవంగ భక్తులందఱుని
న్నుఁ బ్రస్తుతింప । వేదనాదమ్ముచెలఁగఁగ వెంటనడచు । వారితోఁగూ
డిఠీవినొయ్యారమెసఁ గ । నుందుగరుడగమనుఁ డవై పొందుగాను
! ॥ వీత ॥ 20

వ్రేపల్లెలోనున్న గోపికలందఱు జలకేళిసలిపెడు సమయమం
దు । బాలకేళిదలిర్పఁ బనిగొనియటకేగి చీరలమ్రుచ్చిలి చిన్నిపొన్న ।
వృక్షంబు పై నిడివివిధనాదంబుల వేణువూదుచునుండ వేడుకలర । చీరల
గన్గొననేరకయువిదలు శ్రీబాలకృష్ణుని చెంతకేగి । చనునె శ్రీకృష్ణయి
టుచేయసాహసంబు? । నంచువచియింప సరసోక్తిమించఁబలుకు । కేళి
యొప్పఁగఁబొన్నపైఁ గేరుదు గద ॥ వీత ॥ 21

శ్రీరామ జయరామ చారుగుణస్తోమ జగదభిరామరాక్షసవిరా
మ । సద్గుణాంబుధిసోమసంగరరిపుభీమ భక్తవత్సలరామభవ్యనామ ।
నీలమేఘశ్యామ పాలితసుత్రామ జలధిబంధనరామ జయతురామ । కా
కుత్స్థకులరామ కారుణ్యనిధిరామ సుందరరామనిస్ జూతురామ । పేట
వారినినన్నుబ్రేమమీఱ । నీదునామంబుఁ బల్కుటనియతిచేసి । ప్రో
చుచుండుమయనిశముపుణ్యపురుష ! ॥ వీత ॥ 22

రఘువంశసంభూత రమ్యగుణవ్రాత భువనత్రయాతీతపుణ్యపు
రుష । నిఖిలలోకాధారనిర్మలమణిహార కాంతియుతశరీర గరుడగమన
ముక్తిప్రదాయకమురరాక్షసాంతక మునిజనపోషక ముదితహృదయ
। పరమపావననామ బాణగర్వవిరామ వైకుంఠపురధామ వనజనాభ ।
నీదునామస్మరణచేతనిన్నుఁగలసి । పోరికై కొందుకరుణనుబాల్పెసంగఁ
బోవకున్నను నిజమిది దేవదేవ ॥ వీత ॥ 23

పాత్రతాపాత్రతఁ బడయంగనొల్లక ధాత్రినిటలఁచినమాత్రము
ననె । యంతలింతలుగననంతబ్రహ్మాండము లందుపొతలుగ వెలుగు

చుండు । జంతుసంతానంబు లెంతయేనియుఁగొలం తలనందకుండఁజిం
తలనుబాపు । సర్వమయుండవుసర్వరక్షకుఁడవు జగదేకగురుఁడవుసా
మివీవె । యనుచుశరణంటినీ వెబల్ ఘనుఁడవంటిఁ । గావుమంటిని నీ
వెనాగతివటంటి । భక్తుఁడనటంటినీవెనాప్రభుఁడవంటిఁ ॥ సీత ॥ 24

ఉభయపార్శ్వంబులనోగినమ్మవారుండి సిందుసపర్యల నెఱపు
చుండఁ । మంగతాయారుతోఁ జెంగట వెంకటేశ్వరులుండి యొక
యంశసరణిజెలుపఁ । బన్నిద్దఱాళ్వార్లు పరమభక్తిదలిర్ప సన్నిధినోక
యింపుసలుపుచుండ । దౌవారికులుకడుధైర్యంబుతోనహర్నిశలుఘా
రాలొప్పనిచ్చుచుండ । నధికవైభవ మెసఁగంగనఖిలజనులు । కాంతు
నినుఁజూడరాఁగనుగరుణహృదయ । మెసఁగ సాక్షాత్కరించెదీవిశ్వరే
శ ! ॥ సీత ॥ 25

మత్స్యమైజలధిసోమకుఁజంపెనీకర్త కూర్మమైకుధరమ్ముఁబేర్మి
నైతెఁ। గిటియైనువర్ణాక్షుఁగెడపినాఁడీసామి నరసింహుఁడై బాలుఁగరుణ
నేలె । వటువయబలిఁ బట్టిపఱచినాఁడీహరి భార్గవుండై నృపప్రతతినడఁ
చె । రాముఁడై రావణురహిఁగూల్చెనీశౌరి కృష్ణుఁడై కంసాదిఁగీటడం
చె । బౌద్ధుఁడైయొప్పి యున్నట్టిబ్రహ్మమితఁడె । కల్కికాఁబోవునట్టి
సుజ్ఞానియితఁడె ।యంచునందఱునానందమందుచుందు్రి ॥ సీత ॥ 26

శ్రీరామసీదగుశృంగారమునకును మంగళంబులు శుభమంగళ
ములు । శరణాగతత్రాణబిరుదునకెల్లెడ మంగళంబులు శుభమంగళ
ములు । తలఁపఁదరముకాని తాలిమి కెంతయు మంగళంబులు శుభ
మంగళములు। నిర్హేతుక టాక్షనిశ్చలత్వమునకు మంగళంబులు శుభ
మంగళములు । మాతజనకాత్మజకు శుభమంగళములు । మాన్యదాస
జనాళికి మంగళములు । రంగుమీఱఁబేటకు శుభమంగళములు ॥
సీత ॥ 27

వైకుంఠనాథనావాంఛతీఱంగనుజేసితిఁబద్యముల్ చెలఁగిభక్తిగా
।న్కనిచ్చెడుభాగ్యగరిమవాటిల్లెనాకంచునానందంబునందుచుంటి।ముక్తి
యకుఁడవుమోహనరంగఁడ వగునీకుదాసుండనగుటఁజేసి । ధాత్రిలోన
మి గులధన్యజనాళిలోఁ గలసితిరుగనాకుఁ గలిగెనిపుడు । శాశ్వతంబుగ
ని ప్పేటసామివగుచుఁ । బ్రోచుచుందువుగాకయిప్పురజనులను । బుధ
మిననన్నేలెదవుగాక పూర్ణకృపను॥పీతభవకామ సీతాసమేతరామ! ॥ 28

శ్రీసీతారామతారావళి.

సంపూర్ణము.

శ్రీసీతారామార్పణమస్తు.

మంగు వేంకటరంగనాథరావు
బుక్కు సెల్లరు
గోదావరిజిల్లా కాకినాడ.

10712